ఉద్యోగ విరమణ సహజం

విజయశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న కలెక్టర్, అధికారులు

మెదక్, జూలై 31 (నమస్తే తెలంగాణ) : వృత్తిగా కాకుండా సేవా భావంతో పశుసంవర్ధక శాఖ అధికారిగా విజయ శేఖర్ రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, రాజకీయ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పంట రుణమాఫీ

మెదక్‌రూరల్, జూలై 31 : అర్హులందరికీ పంట రుణమాఫీ అవుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మండల పరిధిలోని ర్యాలమడుగు రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ కాని రైతులు మండల అధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కలెక్టర్‌ను పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయధికారులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

కొల్చారం, జూలై 31 : గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా పోతిరెడ్డిపల్లిలో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే పరిశుభ్రతా పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఏవో శ్వేతాకుమారి, ఏఈవో వినితాభవాని, పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఉన్నారు.

వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

- పుర ఆదాయానికి గండి కొడుతున్న వారిని తొలగించాలి
- ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలి
- ఎజెండాలోని అంశాలపై ప్రస్తావన

సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ మున్సిపాలిటీ, జూలై 31 : మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం వాడీవేడిగా జరిగింది. ఈ సమావేశం చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఎజెండాలోని అంశాలపై ప్రస్తావించారు. పట్టణంలోని పాత బస్టాండ్, పటేల్‌కుంటలో ఉన్న మున్సిపల్ సముదాయంలో దుకాణాలు పొందిన లబ్ధిదారులు వ్యాపారాలు నిర్వహించుకోకుండా మరొకరికి అధికంగా అద్దెకు ఇచ్చి లబ్ధి పొందుతున్నారని కౌన్సిలర్ లక్ష్మీనారాయణగౌడ్ అన్నారు. అలాంటి వారిని తొలగించి దుకాణాలకు వేలం వేయాలన్నారు. వేలం ద్వారా మున్సిపల్‌కు ఆదాయం చేకూరుతుందన్నారు. ఇందుకు పలువురు పాలకవర్గ సభ్యులు మద్దతు పలికారు. పట్టణంలోని ప్రధాన రహదారి ఇరువైపులా దుకాణాల ఎదుట ఉన్న పార్కింగ్ స్థలాల్లో టీస్టాల్, పానీపూరి, మిర్చి సెంటర్లు తదితర వాటిని నిర్వహిస్తున్న వారి నుంచి నెల నెలా రూ.8 వేల నుంచి 10 వేల వరకు డబ్బులు వసూళ్లు చేస్తున్న దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తెలిపారు. మార్కెట్‌లో శిథిలావస్థకు చేరిన మున్సిపల్ దుకాణాలను కూల్చి వేసి మూడేండ్లు గడుస్తుందని వెంటనే నూతన సముదాయం నిర్మించాలని కౌన్సిలర్ కృష్ణారెడ్డి కోరారు. ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదాల్లో ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలు కోల్పోయారని కౌన్సిలర్ మామిళ్ల అంజనేయులు గుర్తు చేశారు. రాందాస్ చౌరస్తాలో మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణాల పనులు సత్వరమే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎజెండాలోని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో కౌన్సిలర్లు లింగం, శ్రీనివాస్, షమీయొద్దిన్, జయరాజ్, శేఖర్, విశ్వం, వసంత్, బట్టి లలిత, దొంతి లక్ష్మి, కల్యాణి, శంసున్నిషా బేగం, వేదవతి, యశోధ, చందన, నిర్మల, మేఘమాల, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి పోలీస్ యాక్ట్ అమలు

మెదక్ అర్బన్, జూలై 31 : శాంతి భద్రతల దృష్ట్యా ఆగస్టు 1 నుంచి 31వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఏ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీకి చర్యలు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 31 : జిల్లా కేంద్రంలోని మహిళా గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ ఉమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరం (ఎంపీసీఎస్, ఎంపీసీ, ఎంబీజడ్‌సీ, బీకాం, బీఏ గ్రూపుల్లో)లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఆసక్తి ఉన్న విద్యార్థినులు ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చేగుంట, జూలై 31: సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్ తండ్రి సుదర్శన్ మంగళవారం మృతి చెందారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విషయం తెలుసుకుని బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోమండ్ల నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, రాజ్‌గోపాల్, జయరాములు, వెంకటి, బక్కి రమేశ్, విశ్వేశ్వర్, సత్యనారాయణ, డిష్‌రాజు, శ్రీకాంత్, నర్సింహులు జర్నాల్‌సింగ్ తదితరులున్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

-మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

మెదక్, జూలై 31 (నమస్తే తెలంగాణ) : బీసీ గణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ కుల గణన చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ కుల గణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే అది తెలంగాణలోనే దాదాపు 2 కోట్ల మంది బీసీలకు అన్యాయం చేసినట్టు అవుతుందన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విడుదల చేసినట్టు చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్ధానాన్ని మరోసారి గుర్తు చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

శివ్వంపేట, జులై 31 : సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు అని చూడకుండా సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి వ్యక్తిగత దూషణలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. ఉమ్మడిరాష్ట్రంలో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు మంత్రులుగా పని చేశారని, వారిని కంటతడి పెట్టించేలా రేవంత్‌రెడ్డి తీరు ఉండడం దుర్మార్గమని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఐఎన్‌టీయూసీపై సీఐటీయూ విజయం

మనోహరాబాద్, జూలై 31 : మండల పరిధిలోని రామాయిపల్లిలోని ఇండస్ మెడికేర్‌లో బుధవారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీపై సీఐటీయూ విజయం సాధించింది. ఐఎన్‌టీయూసీ అభ్యర్థి మహిపాల్‌రెడ్డిపై నాలుగు ఓట్ల తేడాతో సీఐటీయూ అభ్యర్థి మల్లిఖార్జున్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల వరకే రాజకీయమని, కార్మికులంతా సమానమన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని, కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్, నాయకులు బాలేష్, తిరుపతి, గురుమూర్తి, ఉపేందర్, రమేశ్, గోవింద్, సత్యనారాయణ, ధృశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

చిన్నశంకరంపేట: మొక్క నాటుతున్న జిల్లా పరిశ్రమలశాఖ అధికారి కృష్ణమూర్తి

చిన్నశంకరంపేట, జూలై 31 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని జిల్లా పరిశ్రమలశాఖ అధికారి కృష్ణమూర్తి సూచించారు. వనమహోత్సవంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని ఖాజాపూర్ శివారులో కావేరి పరిశ్రమ మేనేజర్ పరమేశ్వర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ సిబ్బంది సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను కాపాడుకోవాలి

చిన్నశంకరంపేట, జూలై 31 : నాటిన మొక్కలను కాపాడుకోవాలని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. బుధవారం ఆమె చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కార్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సోదరాభావంతో మెలగాలి

నిజాంపేట, జూలై 31 : గ్రామంలోని అన్ని కులాల వారు సోదరాభావంతో కలిసి మెలిసి ఉండాలని నిజాంపేట ఆర్ఐ గంగాధర్ గౌడ్ అన్నారు. బుధవారం కల్వకుంట ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ఆర్ఐ మాట్లాడారు. అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమ, ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌మద్దూర్‌లో..

నర్సాపూర్, జూలై 31 : మండల పరిధిలోని కాగజ్‌మద్దూర్‌లో ఎస్సై పుష్పరాజ్ రెవెన్యూ అధికారులతో కలిసి బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఫైజల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్

మెదక్ రూరల్ జూలై 31 : ఎస్పీ ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని మాచవరంలోని పభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్, రూరల్ ఏఎస్సై శివకుమార్, జిల్లా కళా బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

వెల్దుర్తి, జూలై 31. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలని ఎస్సై నవత అన్నారు. బుధవారం మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, ఇంటర్‌నెట్ వినియోగం, సెల్‌ఫోన్ వాడకం, ఆన్‌లైన్‌గేమ్‌లపై విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లాయక్‌అలీ,ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

పెద్దశంకరంపేట, జూలై 31 : గ్రామస్తులకు చట్టాలపై అవగామన అవసరమని తహసీల్దార్ గ్రేసీబాయి, ఎస్సై శంకర్‌లు అన్నారు. బుధవారం మండలపరిధిలోని రామోజిపల్లిలో నిర్వహించిన సివిల్స్ రైట్స్ డే కార్యక్రమలో వారు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శరనప్ప పాల్గొన్నారు.

మెదక్ డీఎఫ్‌వోగా జోజి

మెదక్ మున్సిపాలిటీ, జూలై 31 : మెదక్ జిల్లా అటవీ శాఖాధికారిగా ఎం.జోజీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జోజీ హైదరాబాద్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మెదక్ డీఎఫ్‌వోగా పని చేసిన రవిప్రసాద్ జగిత్యాలకు బదిలీ అయ్యారు.

అటవీ సమస్యలపై దృష్టి సారించాలి

శివ్వంపేట, జూలై 31 : మండల పరిధిలోని అటవీ సమస్యలపై దృష్టి సారించాలని శివ్వంపేట తాజా మాజీ ఎంపీపీ, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ బుధవారం నూతన డీఎఫ్ఓ జోజిని కోరారు. మండలంలోని కొత్తపేట, నవాబ్‌పేట, రత్నాపూర్ తదితర గ్రామాల్లో అటవీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్టు తెలిపారు.

నిరాహార దీక్ష విరమించండి

రైతుల నుంచి వినతి పత్రాన్ని స్వీకరిస్తున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్, జూలై 31 : కొండపోచమ్మ కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు చేస్తున్న నిరాహార దీక్షను విరమించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి రైతులను కోరారు. తమకు న్యాయం చేయాలని బుధవారం రైతులు ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. 20 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న రైతులతో చర్చించామన్నారు. రైతులు అందజేసిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. తనకు సాధ్యమైనంత వరకు రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని రైతులకు తెలిపారు.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

మెదక్‌రూరల్, జూలై 31 : తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1నుంచి 7వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి బ్రహ్మజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది థీమ్ అంతరాలను తొలగించి తల్లి పాల ప్రాముఖ్యతను చాటుదామని నిర్ణయించామని తెలిపారు.

విజయవంతం చేయాలి

శివ్వంపేట, జూలై 31 : ఆగస్టు 1నుంచి 7వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తపేటలో శివ్వంపేట సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల రిపోర్టులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కౌడిపల్లి, జూలై 31 : అంగన్‌వాడీ టీచర్లు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలోని రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

శివ్వంపేట, జూలై 31 : తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాసంగారి సురేశ్ మంగళవారం కుటుంబంతో కలిసి బంధువుల ఇంట్లో శుభకార్యానికి వేరే గ్రామానికి వెళ్లారు. మరుసటి రోజు ఇంట్లో చోరీ జరిగిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.60వేల నగదు, 20 తులాల వెండి వస్తువులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

చేగుంట, జూలై 31: మద్యానికి బానిసై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన అనంతసాగర్‌లో జరిగింది. గ్రామానికి చెందిన బుర్ర సురేశ్‌గౌడ్ (33) కొన్ని రోజులుగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఉరి వేసుకొన్నాడు. మృతుడి భార్య నవీన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాల్‌రాజు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చేగుంట, జూలై 31: రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పోతాన్‌శెట్టిపల్లి సమీపంలో బుధవారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మనోహరబాద్ మండలం తూపాకుల పల్లె గ్రామానికి చెందిన గాంటి శివలక్ష్మి (48) చేగుంట మండలం చందాయిపేటలోని వారి బంధువుల ఇంటి వెళ్లేందుకు మాసాయిపేట చౌరస్తా వద్ద ఓ దిచక్రవాహంపై వెళ్లింది. పోతాన్‌శెట్టిపల్లి సమీపంలోకి చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన మరో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శివలక్ష్మికి తీవ్ర గాయాలు కాగా దవాఖానకు తరలిస్తుండంగా మృతి చెందినట్లు వారు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపేట, జూలై 31 : మండలంలోని నగరం గ్రామానికి చెందిన కాస్తి సిద్ధరాములు (51) అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ మోహన్‌నాయక్ బాధిత కుటుంబసభ్యులను బుధవారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గేమ్‌సింగ్, సుభాశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ జడ్పీటీసీ పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శిస్తున్న మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా

శివ్వంపేట, జులై 31 : శివ్వంపేట మండలం గూడురు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బేగరి నర్సయ్య తల్లి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, తాజా మాజీ సర్పంచ్‌లు స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ముద్దగల్ల లక్ష్మినర్సయ్య, బాసంపల్లి రామాగౌడ్, వంజరి కొండల్, పోచాగౌడ్, బంగారయ్య, సాయిలు, రాములు, యాదగిరి తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

శివ్వంపేట, జులై 31 : మండల పరిధిలోని రత్నాపూర్‌లో కొన్ని రోజుల నుంచి తాగునీటి ఎద్దడి నెలకొంది. ఈ విషయమై పలువురు గ్రామస్తులు మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్ గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన బుధవారం గ్రామంలో సొంత ఖర్చులతో నూతన బోరును వేయించారు. దీంతో గ్రామస్తులు మాజీ జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు బొగ్గుల సాలమ్మ, పత్రాల శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు బొగ్గుల యాదగిరి, ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, అశోక్, రవీందర్‌గౌడ్, భాస్కర్, బాలేశ్, బీఆర్ఎస్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

చిన్నశంకరంపేట, జూలై 31 : బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన చిన్నశంకరంపేట పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఎస్సై నారాయణను అడిగి తెలుసుకున్నారు.

పీఎస్ తనిఖీ

చేగుంట, జూలై 31: చేగుంట పోలీసు స్టేషన్‌ను మెదక్ ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి బుధవారం సాయంత్రం అకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్‌లోని కేసుల వివరాలు,సిబ్బంది పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, రామాయంపేట సీఐ వెంకట్‌రాజాగౌడ్, చేగుంట ఎస్సైస్సై బాల్‌రాజు,పోలీసు సిబ్బంది ఉన్నారు.

రత్నాపూర్‌లో ట్రిపుల్ ఆర్ సర్వే


సర్వేలో పాల్గొన్న ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి

శివ్వంపేట, జులై 31 : మండల పరిధిలోని రత్నాపూర్‌లో పెండింగ్‌లో ఉన్న ట్రిపుల్ ఆర్ కోసం భూముల సర్వేను బుధవారం అధికారులు చేశారు. పంచాయతీ పరిధిలోని సుమారు 1200 మీటర్ల పొడవునా రెండు టీములు వచ్చి సర్వే చేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌చారీ, ఆర్ఐలు కిషన్, సునీల్, సర్వే అధికారులు ఉన్నారు.

సూరారంలో వైద్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చిన్నశంకరంపేట, జూలై 31 : మండల పరిధిలోని సూరారంలో రెండో రోజు బుధవారం వైద్య శిబిరాన్ని కొనసాగించారు. సూరారం గ్రామానికి చెందిన విద్యార్థి కుమ్మరి నిఖిల్ డెంగీ వ్యాధితో మృతి చెందగా అప్రమత్తమైన వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సుమారు 50 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాంపల్లి ఏఎన్ఎం, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నవీన్

కౌడిపల్లి, జూలై 31 : కౌడిపల్లి బీఆర్ఎస్ యువనాయకుడు పోలనవీన్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం స్థానిక సర్కారు దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ దుర్గారెడ్డి, సందీప్, నవీన్, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి ఆలయ హుండీ లెక్కింపు

రామాయంపేట, జూలై 31: రామాయంపేట మహంకాళి అమ్మవారి హుండీని సిబ్బంది లెక్కించారు. బుధవారం ఆలయ సిబ్బంది మేనేజర్ రవిశర్మ, ఆలయ కమిటీ చైర్మన్ పాండు రంగాచారి, పోలీసులు, ఆలయ కమిటీ అధ్వర్యంలో హుండీని లెక్కించారు. లెక్కింపులో భాగంగా హుండీలో రూ.99వేల 454 వచ్చినట్లు చైర్మన్, మేనేజర్ తెలిపారు. కార్యక్రమంలో శ్యాంరాజు, యాదగిరి, సత్యం, నరేశ్, లక్ష్మి, పూజారి నాగరాజుచారి పాల్గొన్నారు.

నేడు స్పాట్ అడ్మిషన్లు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 31 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎస్టీ కేటగిరీలో ఖాళీల భర్తీ కోసం ఆగస్టు 1న స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 13, బైపీసీలో 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. 2024లో పదో తరగతి ఉతీర్ణులైన బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న బాలికలు ఒరిజినల్ టీసీ, బోనఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

వరి పంట పరిశీలన

పెద్దశంకరంపేట, జూలై 31 : మండల పరిధిలోని కొత్తపేట, శివయపల్లి గ్రామాల్లో రైతుల వరి, పత్తి పంటలను వ్యవసాయాధికారి యాదగిరి బుధవారం పరిశీలించారు. మండలంలో ఇప్పటి వరకు 8750 ఎకరాల వరిపంట, 3650 ఎకరాల్లో పత్తి పంట సాగుచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఈవో మమత ఉన్నారు.

బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడి పుట్టిన రోజు వేడుకలు


రాజుకు శాలువా కప్పుతున్న తిరుపతిరెడ్డి

నిజాంపేట, జూలై 31 : హైదరాబాద్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అధ్వర్యంలో నిజాంపేట బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్ రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిప్పల్‌తుర్తి కేజీబీవీలో బోనాల సంబురాలు

బోనమెత్తిన ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు

నర్సాపూర్, జూలై 31 : మండల పరిధిలోని చిప్పల్‌తుర్తిలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం బోనాల సంబురాలను జరుపుకొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులను ధరించి బోనాలు ఎత్తారు. విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులుచ విద్యార్థినులు పాల్గొన్నారు.

దేవులపల్లిలో వైద్యశిబిరం

కౌడిపల్లి, జూలై 31 : మండల పరిధిలోని దేవులపల్లిలో డెంగీ వ్యాధి బారిన పడడంతో స్పందించిన సిబ్బంది గ్రామంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో గ్రామస్తులందరికీ రక్త పరీక్షలు చేశారు. డీపీవో యాదయ్య, ఉపవైద్యాధికారి సృజన వైద్య పరీక్షలను పరిశీలించి, గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పర్యటించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

చెరువు కట్ట మరమ్మతుల పరిశీలన

కుడిచెరువు కట్ట మరమ్మతులను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ రాజేందర్

వెల్దుర్తి, జూలై 31. మండల కేంద్రంలోని కుడిచెరువు కట్ట మరమ్మతులను తాత్కాలికంగా చేపట్టినట్లు ఇరిగేషన్ డీఈ రాజేందర్ అన్నారు. బుధవారం కట్ట మరమ్మతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ.. కుడిచెరువు కట్ట తూము పూర్తిగా పూడుకు పోవడంతో తూము నుంచి నీరు రాలేదన్నారు. దీంతో యాసంగి సీజన్‌లో సాగు నీటి కోసం తూముకు అవతలి వైపు కట్టను కొద్దిగా తొలిగించి తూముకు మరమ్మతులు చేసి నీటిని విడుదల చేశామన్నారు. పూర్తిస్థాయి మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WATER PROOFING
★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.
NT-326124
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి

కృష్ణ దంపతులను సన్మానిస్తున్న విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 31 : ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు నర్సింగ్, సత్యనారాయణ, రమేశ్, ప్రవీణ్ గౌడ్ అన్నారు. విధి నిర్వహణలో 28 ఏండ్లు విశిష్ట సేవలు అందించి బుధవారం ఉద్యోగ విరమణ చేసిన ట్రాన్స్‌కో ఫోర్‌మెన్ కృష్ణ దంపతులను విద్యుత్తు కార్మిక సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాగరాజు, రత్నం, ప్రతాప్‌రెడ్డి, కనకయ్య, సాయిలు, బాబురావు, భిక్షపతి, వెంకటేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను బీసీ 'ఏ'లో చేర్చాలి

చిన్నశంకరంపేట, జూలై 31: ముదిరాజులను బీసీ 'ఏ'లో చేర్చాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముదిరాజు మహాసభ ఆధ్వర్యంలో బుధవారం చిన్నశంకరంపేట తహసీల్దార్ అబ్దుల్ మన్నన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాధాకృష్ణ, లక్ష్మణ్, యాదగిరి, గోపాలకృష, అయ్యోరి లక్ష్మణ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్లయింట్ శ్రీమతి ఏ.తులసి లత, భర్త: ఏ.జితేందరరావు, నివాసం: 302 ఏ, ఉషా అరుణ్ అపార్ట్‌మెంట్, రోడ్ నెంబర్ 13, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034, ఫోన్ నెం. 7738994589 తరపున తెలియజేయునది ఏమనగా, శ్రీ గంగుమళ్ల సంతోష్‌రెడ్డి, తండ్రి: గంగుమళ్ల బక్కరెడ్డి, వయస్సు: 62 సం॥, నివాసం: ఇంటి నెంబర్ 4-8, యావపూర్ గ్రామం, తూప్రాన్ మండలం, మెదక్ జిల్లా, తెలంగాణకు సంబంధించిన వ్యవసాయ భూమి అనువంశికం ద్వారా సంక్రమించిన సర్వే నెంబర్ 536/అ, విస్తీర్ణం 0.10 గుంటలు మరియు సర్వే నెంబర్ 537/అ, విస్తీర్ణం 0.12 గుంటలు, పూర్తి విస్తీర్ణం ఎ. 00.22 గుంటల భూమి పాస్‌బుక్ నెంబర్ T08190110381, ఖాతా నెంబర్ 619 ప్రకారం తూప్రాన్ తహసీల్దార్ ద్వారా సంక్రమించిన భూమిని నా క్లయింట్ శ్రీమతి ఏ.తులసి లత, భర్త: ఏ.జితేందర్‌రావు, వయస్సు: 63 సం॥, గృహిణి, హైదరాబాద్ వాస్తవ్యులు కొనుగోలు చేయడానికి పెద్దమొత్తంలో బయానా చెల్లించి, ఒప్పంద పత్రం వ్రాసుకున్నారు. కావున, ఇట్టి విక్రయంపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, ఆక్షేపణలు ఉన్నట్లయితే ఈ ప్రకటన వెలువడిన వెంటనే 5 దినములలో సరియైన సాక్ష్యాధార దస్తావేజులతో కొనుగోలుదారును సంప్రదించగలరు. గడువు ముగిసిన తర్వాత ఎటువంటి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, ఆక్షేపణలు లేవని భావించి కొనుగోలుదారు ఆస్తిని రిజిస్టర్ చేయించుకొనగలరు. ఆ తరువాత అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, ఆక్షేపణలు పరిగణింపబడవని పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. **షెడ్యూల్ ఆస్తి:** యావపూర్ గ్రామం, తూప్రాన్ మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ, సర్వే నెంబర్ 536అ, 537అ, **హద్దులు:** ఉత్తరం: బి.సంజీవగారి వ్యవసాయ భూమి, దక్షిణం: ఎస్.సత్యపాల్‌రెడ్డిగారి వ్యవసాయ భూమి, తూర్పు: వి.నవీన్‌రెడ్డిగారి వ్యవసాయ భూమి, పడమర: ముక్కెర యాదమ్మగారి వ్యవసాయ భూమి.

సం/- **బి.శుభకరణ్**, న్యాయవాది,
నిర్మల్, సెల్ నెం. 9908099362.